క్లుప్తంగా

నేడు ములకలచెరువులో 'జగనన్నకు చెబుదాం'

ములకలచెరువు: స్థానిక మండల కేంద్రంలోని సీఎల్ఆర్సీ భవనంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ములకలచెరువు: అక్రమంగా ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీటీయం మండలం కాట్నగల్లుకు చెందిన పి. ఆంజినేయులు(44), టి. శ్రీనివాసులు(37) ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తుండగా జింకలమిట్ట క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి 96 టెట్రా ప్యాకెట్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

నాడు-నేడు పనుల పురోగతిపై సమీక్ష

మదనపల్లె సిటీ: ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా నాడు-నేడు కోఆర్డినేటర్, సమగ్రశిక్ష మొబలైజేషన్ అధికారి జి.కరుణాకర్ తెలిపారు. మదనపల్లె డివిజన్ పరిధిలోని 15 మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ఫీల్డ్ ఇంజినీర్లతో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం సమీక్షా నిర్వహిస్తారన్నారు. మధాహ్నం 1 గంటలకు జరిగే సమీక్షా సమావేశంకు పూర్వ చిత్తూరు జిల్లాకు చెందిన 15 మండలాల విద్యాశాఖ అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలన్నారు. దీంతో పాటు అదనపు తరగతి గదులు నిర్మాణం జరుగుతునన అంగన్‌వాడీ సీపీడీపీలు కూడా తప్పకుండా హాజరు కావాలన్నారు.

వాహనాల వేలం ద్వారా రూ. 39,700 ఆదాయం

పీలేరు రూరల్ : పీలేరు సర్కిల్ పరిధిలో గత ఏడాది పట్టుబడిన మూడు ద్విచక్రవాహనాలకు వేలం వేయగా రూ. 39,700 ఆదాయం వచ్చినట్లు సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో టీవీఎస్ ఎక్స్‌ఎల్ రూ. 2700, పల్సర్ రూ. 17000, స్కూటీ రూ. 20000కు హెచ్చుపాట దారులు దక్కించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నరసింహుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బెంగళూరు, తిరుపతికి ప్రత్యేక బస్సు సర్వీసులు

మదనపల్లె సిటీ: దసరా పండగను పురస్కరించుకుని బెంగళూరు, తిరుపతికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం డిపో కార్యాలయంలో సిబ్బంది సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సాధారణ చార్జీలతో దసరా స్పెషల్స్ నడుపుతామన్నారు. దీంతో పాటు తిరువణ్ణామలై, శబరిమలైలకు స్పెషల్ బస్సులు నడపుతామన్నారు. కార్గో ఆదాయం పెంచాలన్నారు. కార్యక్రమంలో సీఐ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

భయ్యారెడ్డిగారిపల్లిలో పశువైద్య శిబిరం

కలికిరి: మండలంలోని మర్రికుంటపల్లి గ్రామం భయ్యారెడ్డిగారిపల్లిలో ఫార్మర్ ప్రొడ్యూసర్ మార్క్స్ (ఎఫ్‌పీఐ) ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పశువులకు పిడుదల నివారణ మందు పిచికారీ చేశారు. అనారోగ్య పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారిణి భార్గవి, ఎఫ్‌పీఐ మేనేజర్ విష్ణుతేజ, క్రిష్ణవేణి, క్రిష్టారెడ్డి, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

సైబర్‌నేరాల నివారణపై అవగాహన కల్పించాలి

కలకడ : మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలోని మహిళా పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో సైబర్‌నేరాల నివారణపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచాలని ఎస్ఐ సిటిస్వామి సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సచివాలయం మహిళ పోలీస్ లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. గ్రామాల్లో మహిళలపై దాడులు, అక్రమ రవాణ, సారా విక్రయాలు, నూతన వ్యక్తుల సంచారం ఎప్పటికి అప్పుడే తెలియజేయాలన్నారు. సెల్ ఫోన్‌కు వచ్చే అపరిచిత కాల్స్, యాప్‌లు, ఓటీపీలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసపూరిత ప్రకటనలు నమ్మకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

కలికిరి: కలికిరి మండలంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బుధవారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. కలికిరి గ్రామ పంచాయతీ చెరువుముందరపల్లిలో నూతన వాటర్‌ప్లాంట్, పత్తేగడ గ్రామం శెట్టిపల్లి వద్ద రైతు భరోసా కేంద్రం, ఇతర కార్యక్రమాల్లో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

జననీ శివకామిని..జయశుభకారిణి

మదనపల్లె సిటీ: పట్టణంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు అమ్మవార్ల ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. జిల్లాలో అత్యంత పేరుప్రఖ్యాతులుగాంచిన వాసవీభవన్‌వీధిలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని శ్రీ గాయిత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం కలిప్పించారు. స్థానిక ఈస్టుకొత్తపేట, బర్మావీధి ప్రాంతాల భక్తులు అమ్మవారికి సారెను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. శ్రీ వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

లక్ష్మీదేవి అలంకరణలో రౌద్రాల అంకాలమ్మ

పీలేరు : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వెలసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మ అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మంగళవారం ఉదయం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు.

ఓంశక్తిగా శ్రీ నల్లవీరగంగాభవాని

వాల్మీకిపురం: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ నల్లవీరగంగాభవాని అమ్మవారి ఆలయంలో గంగాభవాని అమ్మవారు ఓంశక్తి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్థానిక శ్రీ లక్ష్మీకామేశ్వరస్వామి ఆలయంలో కామేశ్వరి అమ్మవారు మీనాక్షి అలంకరణ, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో గజలక్ష్మీదేవి, భగవాన్ సత్యసాయి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారు వారు అన్నపూర్ణాదేవి, చింతపర్తిలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు వైష్ణవి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

గాయత్రిదేవిగా గర్నిమిట్ట యల్లమ్మతల్లి

కేవీపల్లె : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గర్నిమిట్టలో శ్రీ యల్లమ్మ అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం గర్నిమిట్ట యల్లమ్మతల్లికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అర్చకులు సురేష్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


మదనపల్లె సిటీ: గాయత్రీదేవి అలంకారంలో వాసవీమాత


మదనపల్లె సిటీ: వెండి కవచం అలంకరణలో చౌడేశ్వరి


పీలేరు : లక్ష్మీదేవి అలంకరణలో అంకాలమ్మ


వాల్మీకిపురం: ఓంశక్తి అలంకరణలో నల్లవీరగంగాభవాని

అన్నపూర్ణేశ్వరిదేవి అలంకారంలో చౌడేశ్వరిదేవి

రామసముద్రం: మండలంలోని గుంతయంబాడి గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం అన్నపూరేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు , పంచామృతాభిషేకాలు , కుంకమార్చనలు ఘనంగా నిర్వహించారు.

గాయత్రీదేవి అలంకారంలో ఎల్లమ్మ

కలికిరి: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కలికిరి గ్రామదేవత ఎల్లమ్మ మంగళవారం గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి సుప్రబాత సేవ, పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేశారు. పట్టణంలో వెలసిన పార్వతీసమేత సోమేశ్వరాలయంలో అమ్మవారు మీనాక్షిదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో సామూహిక లలిత సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు.

అక్షింతల అలంకరణలో అమ్మవారు

ములకలచెరువు: స్థానికంగా ఉండే శ్రీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో మంగళవారం అమ్మవారి విగ్రహానికి ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అభిషేకం నిర్వహించి అక్షింతలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఉభయదారులు పంపిణీ చేశారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మతల్లి అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రెడ్డెమ్మతల్లితో పాటు గుర్రంకొండ గ్రామ దేవతలైన గంగమ్మతల్లి ,శ్రీపోలేరమ్మ , శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవార్లు అన్నపూర్ణాదేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

కుంకుమ అలంకరణలో మాతమ్మ దర్శనం

నిమ్మనపల్లె : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమ్మనపల్లె పెద్దమాదిగపల్లెలోని మాతమ్మతల్లి రెండోరోజు కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిదిరోజుల పాటు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.





నిమ్మనపల్లె : కుంకుమ అలంకరణలో మాతమ్మ, కలికిరి: గాయత్రీదేవి అలంకారంలో..., కేవీపల్లె : గాయత్రిదేవి అలంకరణ, రామసముద్రం : అన్నపూర్ణేశ్వరి దేవి


వాల్మీకిపురం: గజలక్ష్మిదేవి అలంకరణలో వాసవీమాత


ములకలచెరువు: అక్షింతల అలంకరణలో కన్యకా పరమేశ్వరీదేవి



గుర్రంకొండ: అన్నపూర్ణాదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి

తంబళ్లపల్లెకు సాగు, తాగునీరు అందిస్తాం

- ఎన్నికల్లో ఇచ్చిన అభివృద్ధి హామీ నెరవేర్చాం
- రూ.600 కోట్లతో ఇంటింటికి కొళాయి
- ముదివేడు రిజర్వాయర్‌తో రైతాంగానికి సాగునీరు
- బి.కొత్తకోట సభలో ఎంపీ మిథున్‌రెడ్డి



బి.కొత్తకోట సభలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, రైతాంగానికి సాగునీరు అందిస్తామని రాజంపేట ఎంపీ పీవీ.మిథున్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సొంత నిధులతో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, తోపుడుబండ్ల వ్యాపారులకు సోలార్ లైట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో అభివృద్ధి చేస్తామని మాటిచ్చినట్లుగానే అభివృద్ధి చేశామన్నారు. ప్రతి గ్రామానికి తారురోడ్లు, మౌలిక వసతులను కల్పించామన్నారు. త్వరలో ఇంటింటికి కొళాయిల ద్వారా తాగునీటిని అందించే వాటర్‌గ్రిడ్ పథకం ద్వారా నియోజకవర్గంలో రూ.600 కోట్లతో పనులు ప్రారంభం అవుతాయన్నారు. 30 ఏళ్ల తాగునీటికి సమస్య ఉండదన్నారు. ముదివేడు వద్ద రిజర్వాయర్ పూర్తయ్యాక ఇక్కడి నుంచి రైతాంగానికి సాగునీటికి కృష్ణా జలాలను అందిస్తామన్నారు. కరువు ప్రాంతంగా భావించే తంబళ్లపల్లె సమగ్రాభివృద్ధికి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నాలుగన్నరేళ్లలో జరిగిన అభివృద్ధి గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. బి.కొత్తకోట ఆస్పత్రిని అభివృద్ధి చేసి ఆక్సిజన్ ప్లాంట్, వాటర్‌ప్లాంట్, పూర్తిస్థాయిలో వైద్యులు, మందులు అందుబాటులోకి తెచ్చామన్నారు. తంబళ్లపల్లె అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. ప్రయాణికులకు సౌకర్యంగా బి.కొత్తకోట-స్టేట్‌బార్డర్ రోడ్డు నిర్మించామన్నారు. మల్లయ్యకొండను అభివృద్ధి చేశామన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన నియోజకవర్గంలో 900 తారురోడ్ల వేసి ప్రజలకు సౌకర్యం కల్పించామన్నారు. అభివృద్ధిలో తంబళ్లపల్లె రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి సాధించామన్నారు.

చంద్రబాబు అరెస్ట్ విషయంలో ప్రభుత్వం కక్ష సాధింపు లేదు:

చంద్రబాబు అరెస్ట్ విషయంలో ప్రభుత్వం కక్ష సాధిస్తోందని ఆరోపించడం తగదన్నారు. స్కిల్ స్కాంలో అవినీతికి పాల్పడలేదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబు రైతులను రెచ్చగొట్టారన్నారు. టీడీపీ నేతలకు తంబళ్లపల్లె అభివృద్ధి కనిపించడం లేదన్నారు. 14 ఏళ్ల సీఎంగా ఉన్న చంద్రబాబు ఏం చేశారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషనర్ చైర్మన్ ఇక్బాల్ ఆహమ్మద్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, కమిషనర్ పీఆర్.మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ డీఆర్.ఉమాపతి, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, మాజీ జెడ్పీటీసి ప్రదీప్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాలిక్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

పెద్దతిప్పసముద్రం: రాష్ట్ర ప్రజల సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యమని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రంగసముద్రం, పీటీఎం, కందుకూరు, నవాబుకోట, టి సదుం,బూర్లపల్లి, మల్లెల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన నాలుగు గ్రామ సచివాలయాలు, ఆరు రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను వారు లాంఛనంగా ప్రారంభించారు. రంగసముద్రంలోని మహిళలతో ఎంపీ, ఎమ్మెల్యే మమేకమై జగనన్న పాలనా విధానంపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకోగా వారంతా సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహమూద్, శివన్న, కొండా సిద్దార్థ, డ్రిప్ రమణ, గణపతిరెడ్డి, పట్టిరిక శోభా, శంకర్, పప్పు రాజారెడ్డి, సుబ్బరాం, ఖాదర్‌వలి, కేవీ రమణ, సుబ్బిరెడ్డి, నాగార్జునరెడ్డి, అనిత, కుమార్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, బొక్కసం శివ, చాప సుబ్రమణ్యం, తమక శంకర్, కార్యం చంద్ర, కొట్టిమల్లి, సాదిక్, రహ్మతుల్లా, కేశవ్, సయ్యద్‌బాషా, అనసూయమ్మ, రవి, సుబ్రమణ్యరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, శారద, పీఎస్ మధు, డాక్టర్ విశ్వనాథ్, గిరిస్వామి, వెంకట్, నవీన్, బొమ్మె వెంకట్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి


మాట్లాడుతున్న డీపీఓ ధనలక్ష్మి

మదనపల్లె : పేదరికంతో గ్రామీణులు తమ బిడ్డలకు చిన్నవయస్సులోనే పెళ్లిళ్లు చేసి బరువు తగ్గించుకోవాలనే లక్ష్యంతో ఉన్నారని, ఇటువంటి వారిలో చైతన్యం తీసుకువచ్చి బాల్యవివాహాలను అరికట్టేదిశగా కృషి చేయాలని డీపీఓ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాల్యవివాహాలపై మండలస్థాయిలో అవగాహన, గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు, విధులపై పంచాయతీ కార్యదర్శులు, మహిళాపోలీస్‌లు, ఏఎన్ఎమ్, వీఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ...ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే చాలావరకు బాల్యవివాహాల సమస్య తలెత్తదన్న విషయమై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం బాలికావిద్యకు అనేక సదుపాయాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ లక్ష్మీపతి, సీడీపీఓ సుజాత, ఎంఈఓలు ప్రభాకరరెడ్డి, రాజగోపాల్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

వాల్మీకిపురం: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వాల్మీకిపురం సీడీపీఓ భారతి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు 1098కు సమాచారం అందించాలన్నారు. చిన్న వయస్సులో బాలికలు వివాహం చేసుకోవడం జీవితంలో ఎదుగుదలకు ఎన్నో రకాల అవరోధాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటలక్ష్మి, ఏపీఎం నరసింహులు, ఈవోపీఆర్‌డీ పాండురంగ, సూపర్‌వైజర్ రోహిణి కుమారి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


గుర్రంకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

గుర్రంకొండలో అవగాహన ర్యాలీ

గుర్రంకొండ: ప్రస్తుత సమాజంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ ఖాజాబీ, సీడీపీవో భారతి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన గుర్రంకొండలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ సాగింది. అక్కడే బాల్యవివాహాలను అరికడదామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశులు, ఎంఈఓ సురేంద్రబాబు, వైద్యాధికారి రవీంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహలక్ష్మి, రాణి,ఈవోపీఆర్‌డీ బ్రహ్మానందరెడ్డి, ఏఓ నాగశివారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు


మదనపల్లె: జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా


పీలేరులో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జీనత్‌షఫీ


వాల్మీకిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు అందజేస్తున్న అధికారులు, నాయకులు

మదనపల్లె : ప్రజల చెంతకే మెరుగైన వైద్యసేవలను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్యారానగర్ సచివాలయ పరిధిలో స్థానిక జెడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, కౌన్సిలర్లు ఆర్.వి.శివారెడ్డి, డిష్‌రామకృష్ణారెడ్డి, కరీముల్లా, ఎస్వీ.రమణ, సుగుణ, మేస్త్రీశ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు కేశవరెడ్డి, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, షరీఫ్, గుండ్లూరురఫీ, ఎల్ఐసీ.సుధాకర్, రాయల్‌రవీంద్ర, పసుపు రవి, ఆంజనేయులు, జేసీకే కన్వీనర్ బావాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిప్యూటీ డీఎం హెచ్‌ఓ లక్ష్మీ, డాక్టర్.అనుపమ పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్యసురక్ష...

పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వరం అని డీపీఓ మిద్దింటిధనలక్ష్మి, ఎంపీపీ రెడ్డెమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోర్‌వెల్‌మహేష్, వెలుగుచంద్ర, వైస్ ఎంపీపీ రమణ, ఎంపీటీసీ రెడ్డికుమారి, ఎంపీడీఓ భానుప్రసాద్, సీడీపీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం పెద్దకురప్పల్లె పంచాయతీలో సర్పంచ్ రెడ్డెప్పనాయుడు ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండూరు కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, కన్వీనర్లు నంద, కరుణాకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడు, వైస్ సర్పంచ్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

561 మందికి వైద్య సేవలు

పీలేరు : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 561 మందికి వైద్యసేవలు అందించినట్లు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య సేవలు తోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐదుగురిని పై ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, డాక్టర్ శివ, డాక్టర్ సందీప్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

వాల్మీకిపురం: ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని సర్పంచ్ గంగులమ్మ అన్నారు. మంగళవారం ఓబులంపల్లి సచివాలయం పరిధిలోని నాయక్‌వీధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఈవో ఉదయ్‌కుమార్, నాయకులు చింతల ఆనంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవరెడ్డి, శ్రీధర్‌రాయల్, అబ్దుల్ కలీమ్, మదనమోహన్ రెడ్డి, షాహెద్, సాధిక్, ఆనంద, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి

మదనపల్లె : చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన పాలకుడు శ్రీకృష్ణదేవరాయలు అని మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి అన్నారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిని సందర్భంగా పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లో విగ్రహానికి బలిజసేవాసమితి సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జింకాచలపతి మాట్లాడుతూ...భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడిగా కృష్ణదేవరాయలను ప్రజలందరూ అభిమానిస్తారన్నారు. సాహిత్యంలో శ్రీకృష్ణదేవరాయలను ఆంధ్రభోజుడిగా, కన్నడ రాజ్య రమారమణగా కీర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బలిజసేవాసమితి ఈసీ మెంబర్లు మదన, రాజ్‌భవన్‌రాజా, ఆవులసూరి, కత్తిమంజు, నాగేంద్ర, నాగరాజ, హరి, లక్ష్మామూర్తి, ఎస్.మురళీ, రామకృష్ణ, ఆంజనేయులు, అరుణమ్మ, రెడ్డెమ్మ, లీలావతి, శాంతమ్మ, రాణి, జ్యోతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


కృష్ణదేవరాయల విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

గుర్రంకొండ: గుర్రంకొండలో స్థానిక శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు తెలుగుజాతికి, తెలుగు భాషాకు చేసిన సేవను పలువురు కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుంకర శ్రీనివాసులు, నక్కాచంద్రశేఖర్, జమీర్, నక్కాగోపి, గయాజ్ అహ్మద్, చింతిర్ల రమేష్, ఎండీజమీర్, వెంకటేశ్వర్లు, రెడ్డిశేఖర్, చలమారెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే విద్యుత్ అదాలత్

పీలేరు : వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను నిర్వహించినట్లు ఏపీఎస్ పీడీసీఎల్ ఈఈ మునిచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో విద్యుత్ అదాలత్ నిర్వహించారు. పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కలకడ, గుర్రంకొండ, కేవీపల్లె, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళెం మండలాలకు చెందిన అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు. వినియోగదారుల నుంచి ఆరు సమస్యలు అధికారుల దృష్టికి రాగా పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, రిటైర్డ్ జడ్జి ఆంజినేయమూర్తి, ఆర్థిక సభ్యులు రామ్మోహన్‌రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్. అంజనికుమార్, స్వాతంత్ర్య సభ్యులు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.